## లంచగొండుల వివరాలు ఎసిబికి తెలపండి

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు, లంచగొండితనానికి పాల్పడుతున్నట్లు ఎలాంటి సమాచారమున్నా అవినీతి నిరోధక శాఖకు తెలయజేయ వలసిందిగా ఎసిబి డైరెక్టర్ జనరల్ ప్రజలను కోరారు. సమాచారం అలందించిన వారుపేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలకు:**

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ,
మొజంజాహి మార్కెట్ రోడ్, హైద్రాబాద్ -500 001
ఫోన్: (040) 2475132, 247456,24745626



# దేశ టైమ్స్

DESHA TIMES
TELUGU DAILY
VALUME: 16 ISSUE:152

తెలుగు దినపత్రిక


## 'నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, అధ్యక్షతన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, కీలక సమాచార సేకరణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి వాటి వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు.


నల్లగొండ సంపుటి: 16 సంచిక :173 ఎడిటర్ : సయ్యద్ పాష తేది: శుక్రవారం 24-07-2026 పేజీలు:4 వెల: 1.00


## టెక్‌మహీంద్రపై యువతి పోలీసులకు ఫిర్యాదు

కుత్బుల్లాపూర్: టెక్ మహీంద్ర లో భావన అనే ఉద్యోగిని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. తనను అకారణంగా కంపెనీ విధుల నుంచి తొలగించారని ఆమె గురువారం దుండిగల్ పోలీసులను ఆశ్రయించారు. అనారోగ్య సమస్యల కారణంగా మూడు రోజులు సెలవు తీసుకుంటే యాజమాన్యం వేధింపులకు గురిచేస్తుందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ముందస్తుగా సమాచారం ఇచ్చినా అని చెప్పినా వినడం లేదని, వాష్‌రూమ్‌కు వెళ్లాలన్నా అనుమతి తీసుకోవాలని యాజమాన్యం వేధిస్తుందని ఆమె ఆరోపించారు. అనారోగ్య సమస్యలు ఉన్నా విధులకు హాజరుకావాలని ఈ-మెయిల్ ద్వారా ఆదేశించారని అన్నారు.




## వేములవాడలో పది దుకాణాల్లో చోరీ

వేములవాడ, జూలై 22: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో బుధవారం పట్టపగలే దొంగలు హల్‌చల్ చేశారు. జాతర గ్రౌండ్‌లోని గాజుల దుకాణాలు, బొమ్మలు, వంట సామ గ్రి అద్దెకిచ్చే షాపులే లక్ష్యంగా పది దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారు. వంట సామగ్రి అద్దెకిచ్చే దుకాణంలో కి చొరబడిన దొంగలు దర్జాగా కోడిగుడ్ల కూర, బగారా అన్నం వండుకొ ని తిని, శీతల పానీయాలు తాగారు. పది దుకాణాల్లో రూ. 3లక్షల విలువైన వస్తువులతో పాటు రూ. 30వేల నగదు అపహరించుకుపోయినట్టు బాధితులు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు.



## రైలు పట్టాలపై నిలిచిన లారీ..

పెద్దపల్లి, జూలై 22: పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి -- కూనారం ఆర్వోబీ వద్ద రైల్వే పట్టాలపె లారీ నిలిచిపోవడంతో కాసేపు హైటెన్షన్ నెలకొన్నది. బుధవారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ధాన్యం లోడ్‌తో వెళ్తున్న లారీపెద్దపల్లి -- కూనారం ఆర్వోబీ వద్దకు వచ్చింది. అయితే రైలు పట్టాల మధ్య ఎగుడు దిగుడు ఉండడం, లారీ అధిక లోడ్‌తో ఉ ండడం వల్ల ముందుకు కదల్లేకపోయింది. వెంటనే రైల్వే అధికారులు అప్రమత్తమై పలు రైళ్లను నిలిపి వేశారు. స్థానికుల సాయంతో లారీని ముందుకు తోసేందుకు ప్రయత్నించగా, ఎంతకి కదల్లేదు. చివరగా క్రేన్ సాయంతో పట్టాలపై నుంచి లారీని ముందుకు తీసుకెళ్లారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా ఇటీవల పట్టాల మరమ్మతులు సరిగ్గా చేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని స్థానికులు ఆరోపించారు.



## నకిలీ ఎరువును విక్రయించిన వ్యాపారిపై చర్య తీసుకోవాలంటూ రైతు ఆందోళన



నాగర్ కర్నూల్ : రాష్ట్రంలో రైతుల పరిస్థితి నానాటికి దైన్యంగా మారుతుంది. అటు ప్రకృతి కన్నెర, ఇటు వ్యాపారుల మోసాలతో రైతులు అరిగోస పడుతున్నారు. సకాలంలో ఎరువులను ప్రభుత్వం అందించకపోవడంతో వేసుకున్న పంటను కాపాడుకునేందుకు నేరుగా వ్యాపారులను, మధ్యవర్తుల వద్ద కొనుగోలు చేస్తున్న ఎరువులు, విత్తనాలు నకిలీగా తేలుతుండడంతో రైతులు నష్టాలపాలవుతున్నారు.
నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామానికి చెందిన రైతు భీమ్ రెడ్డి అదే గ్రామానికి చెందిన వ్యాపారి ఉదయ్ రెడ్డి వద్ద 70 బస్తాల డీఏపీని ఒక్కొక్క బస్తా 1,400 రూపాయలకు కొనుగోలు చేశాడు. వీటిలో 25 బస్తాల వరకు పొలంలో వాడగా చల్లిన డీఏపీ నీటిలో కరగలేదని వాపోయాడారు. డీఏపీని విక్రయించిన ఉదయ్ రెడ్డిని నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తనకు న్యాయం చేయాలంటూ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు ఎడ్ల బండిపై నకిలీ ఎరువు )తో కలెక్టరేట్ కు బయలు దేరాడు.

## నీట్ పరీక్షను రద్దు చేయాల్సిందే..

దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద 'నీట్' పరీక్షకు వ్యతిరేకంగా రోడ్డెక్కిన విద్యార్థుల పోరాటానికి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి డీఎంకే అధినేత (ణవీఖ జష్త్రఅవట) ఎంకే స్టాలిన్ మద్దతు తెలిపారు. ఆందోళన బాటపట్టిన యువతకు తన పూర్తి మద్దతు ప్రకటిస్తూ 'ఎక్స్ (శ)' వేదికగా కేంద్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును త్రిశంకు స్వర్గంలో పడేసిన నీట్‌ను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు అసలైన పరిష్కారమని స్పష్టంచేశారు.
'రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించండి.. నీట్‌కు వెంటనే స్వస్తి పలకండి' అని డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికనైతే నీట్ పరీక్షను దేశంలోకి తీసుకొచ్చారో ఆ ఆశయాలన్నింటినీ ఈ వ్యవస్థ పూర్తిగా నీరుగార్చిందని స్టాలిన్ ఆరోపించారు. సమాన విద్యా అవకాశాలు, పారదర్శకత, నాణ్యమైన విద్య అన్నవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కేవలం వేల కోట్లు పిండుకునే కార్పొరేట్ కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపడ్డారు.



విద్యార్థులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల డాక్టర్ కలలను నీట్ తుంచేస్తోందని, సామాజిక న్యాయం నిలబడాలన్నా, రాష్ట్రాల హక్కులు కాపాడబడాలన్నా నీట్ రద్దు అనివార్యమని చెప్పారు. ఇకనైనా కేంద్రం తన మొండి వైఖరిని వీడాలని కోరుతూ 'ధ్శుఅ చీజుజు, ఝుజవ కొబఎవత్ం' నినాదంతో విద్యార్థుల వైపు నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## పేపర్ లీక్ విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తాం : మోదీ

పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు.



## సీజేపీ ఆందోళనకు విదేశీ నిధులు..

### ఎన్ఐఏ దర్యాప్తు కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటీషన్


న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో 'చలో పార్లమెంట్'(జబ్రీూాతీశీవర్ం) నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ఆ నిరసన వెనుక భారీ కుట్ర ఉన్నట్లు ఇవాళ ఢిల్లీ హైకోర్టులో పిటీషన్ దాఖలైంది. 'సంసద్ చలో' నిరసనల కోసం విదేశీ నిధులు అందినట్లు ఆ పిటీషన్‌లో తెలిపారు. అయితే తక్షణమే విదేశీ నిధులపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టాలని పిటీషన్‌లో కోరారు. శుక్రవారం ఆ పిల్‌పై విచారణ చేపట్టనున్నట్లు ఢిల్లీ హైకోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాతో కూడిన ధర్మాసనం విచారించనున్నది. అడ్వకేట్ బారున్ కుమార్ సిన్హా ఆ పిటీషన్‌పై వాదించనున్నారు. సతీశ్‌కుమార్ అగర్వాల్ ఆ పిటీషన్ ఫైల్ చేశారు. 'సంసద్ చలో' నిరసన వల్ల దేశ రాజధాని ఢిల్లీలో సాధారణ జనజీవితం స్తంభించిపోయినట్లు ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నారు. నీట పేపర్ లీకేజీ అంశంతో ప్రారంభమైన నిరసన ఆ తర్వత రాజకీయ మలుపు తీసుకున్నదని, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆందోళన నిర్వహించారని, దీని వల్ల ఢిల్లీ



స్తంభించిపోయినట్లు పిటీషన్‌లో సిన్హా పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆ ధర్నాకు మద్దతు ఇచ్చారని, కానీ ఆయనకు విదేశీ సంస్థలతో లింకులు ఉన్నాయని పిల్‌లో పేర్కొన్నారు.

## ఎర్ర సముద్రంలో ఎగిసిపడ్డ మంటలు..!

ఎర్రసముద్రం లో వాణిజ్య నౌకలపై దాడుల పరంపర మరోసారి తీవ్రరూపం దాల్చింది. తాజాగా సౌదీఅరేబియా నైరుతి తీరంలో ప్రయాణిస్తున్న ఓ చమురు ట్యాంకర్‌పై గుర్తుతెలియని క్షిపణి లేదా డ్రోన్ దాడి జరిగింది. దాంతో నౌకలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. యునైటెడ్ కింగ్‌డమ్ మేరిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. సౌదీలోని అల్ షుకైక్ ప్రాంతానికి నైరుతి దిశలో సుమారు 70 నాటికల్ మైళ్ల (130 కిలోమీటర్లు) దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, సముద్ర పర్యావరణానికి కూడా ఇప్పటివరకు ఎలాంటి విఘాతం కలుగలేదని అధికారులు ప్రకటించారు. ఘటన జరిగిన వెంటనే సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. సౌదీ అరేబియాకు చెందిన రెండు చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని తామే సైనిక దాడి జరిపినట్లు యెమెన్‌కు చెందిన హౌతీ రెబెల్స్ వర్గం అధికారికంగా వెల్లడించింది. సౌదీ ప్రభుత్వం తమ అధీనంలో ఉన్న ప్రాంతాలపై దిగ్బంధం విధించిందనే ఆరోపణలతో సౌదీకి చెందిన నౌకలపై సముద్ర నిషేధాన్ని విధిస్తున్నట్లు రెండు రోజుల క్రితమే హౌతీలు ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ దాడి జరిగింది. కీలకమైన బాబ్ ఎల్-మండేబ్ జలసంధికి సమీపంలో ఈ దాడి జరగడంవల్ల పశ్చిమాసియాలో సముద్ర మార్గ భద్రతపై అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ప్రసిద్ధ నౌకాయాన విశ్లేషణ సంస్థ 'క్లెప్లర్' కథనం ప్రకారం.. సెక్యూరిటీ పరిస్థితులు




వేగంగా దిగజారడంతో హర్మూజ్ జలసంధి, బాబ్ ఎల్-మండేబ్ జలసంధి రెండింటి ద్వారా జరిగే ఓడల రాకపోకలు గణనీయంగా పడిపోయాయి. హౌతీల హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్ సమీపంలో అనేక వాణిజ్య నౌకలు తమ ప్రయాణాన్ని నిలిపివేసి వెనక్కి మళ్లినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ కీలక జలసంధులలో నిరంతరం జరిగే దాడులవల్ల గ్లోబల్ షిప్పింగ్ మార్గాలు మారిపోవడమే కాకుండా సరుకు రవాణా ఛార్జీలు (ఫ్రైట్ ఛార్జీలు) విపరీతంగా పెరిగి అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావంపడే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నేను నీళ్లిచ్చే పరిస్థితిలో లేను.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఎల్‌నినో ప్రభావంతో ఓ వైపు వర్షాలు లేక.. మరోవైపు వేసిన పంటలు ఎండిపోతున్న రైతులను కాంగ్రెస్ సర్కార్ నీళ్లను విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. చాలా రోజులుగా ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ రైతులతో కలిసి పాదయాత్ర కూడా చేపట్టింది. కాంగ్రెస్ సర్కార్ నీటిని విడుదల చేయకుండా రైతులను ఎలా వేధిస్తుందో చెప్పేందుకు స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కడియం మాట్లాడుతూ.. నేను నీళ్లు ఇస్తానని మీకు హామీనిస్తే.. ఆ హామీ మీద మీరు పొలం వేసుకుంటే ఒక నెల తర్వాతనో రెండు నెలల తర్వాతనో నీళ్లు రాకపోతే పంట ఎండిపోతే నన్ను శాపనార్థాలు పెడతారు. ఏమైనా ఆరుతడి పంటలు వేసుకుండి.. మొక్కజొన్న, కందులు, పెసర్లు లాంటి వేసుకోండి.. వరినే వేసుకోవాలంటే ఇంకో వారం పది రోజులు సమయం ఉంది. మన అదృష్టం బాగుంటే వర్షాలు పడతాయి.. వరి పంట వేసుకోవచ్చు.



కానీ తొందర పడి ఆగం కావొద్దు.. నేను ప్రస్తుతం నీళ్లిచ్చే పరిస్థితిలో లేను. నా ప్రయత్నమంతా చేస్తున్నా.. దేవాదుల నుంచి నీటిని తీసుకొస్తున్నానని చెప్పుకొచ్చారు. సాగు నీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల ఎలా వ్యవహరిస్తుందో కడియం కామెంట్స్ చెప్పకనే చెబుతున్నాయి.

## ట్రంప్‌కు ఇరాన్ మాస్ వార్నింగ్

ఇరాన్ : హొర్ముజ్ జలసంధిలోని నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిన ప్రతిసారి ఆ దేశంలోని వంతెన పైనో, విద్యుత్తు ప్లాంట్ పైనో దాడి చేసి దానిని నాశనం చేస్తామని అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్‌కూడా ఘాటుగా స్పందించింది. అమెరికాలో 9/11 తరహా దాడులు చేస్తామని ఆ దేశానికి టెహ్రాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. యుద్ధం కొనసాగితే అమెరికాలో జాతీయ సంతాప దినాలు చేసుకోవాల్సి ఉంటుందని, అమెరికా ఇంధన కేంద్రాలు, వంతెనలు లక్ష్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. తమ సూచనలు పాటించిన నౌకలకు మాత్రమే హర్మూజ్‌లో సురక్షిత ప్రయాణానికి అవకాశం ఉంటుందని ఇరాన్ ప్రభుత్వ అనుబంధ సంస్థ తస్నిమ్ ద్వారా ఓ ప్రకటన విడుదల చేసింది. కాగా, హొర్ముజ్ జలసంధిలోని నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిన ప్రతిసారి ఆ దేశంలోని వంతెన పైనో, విద్యుత్తు ప్లాంట్ పైనో దాడి చేసి దానిని నాశనం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ డ్రోన్ ద్వారా దాడి చేసిందా, క్షిపణి ద్వారా చేసిందా అన్నది ముఖ్యం కాదని, ఎలా దాడి చేసినా ఇరాన్ రాజధాని



సమీపంలోని వంతెన, విద్యుత్తు ప్లాంట్‌లపై అమెరికా బాంబులు వేయడం, వాటిని నాశనం చేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌పై తమ దాడులు ఇంకా ముగియలేదన్నారు. అయితే ఇప్పుడు దాడులు ఆపేసినా ఈ యుద్ధం నుంచి తేరుకోవడానికి, దేశ పునర్ నిర్మాణానికి ఇరాన్‌కు 20 ఏండ్లకు పైగా సమయం పడుతుందని అన్నారు.

## ఆస్ట్రేలియాలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మెల్‌బోర్న్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో అనిల్ బైరెడ్డి నాయకత్వంలో రక్తదానం నిర్వహించారు. 'గిఫ్ట్ ఎ స్మైల్ ' కార్యక్రమంలో భాగంగా మెల్‌బోర్న్‌లో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రక్తదాతకు, సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అనిల్ బైరెడ్డి, రమేష్ ముత్యాల, కార్తీక్, సత్య, గుండ సాయిరాం రెడ్డి, దినేష్ పాల్గొన్నారు.



